## పరిచయం

# యెషయా గ్రంథము

ఇంగ్లీషు బైబిల్లో ప్రవక్తలను గురించి వ్రాయబడిన మొట్టమొదటి గ్రంథం యెషయా గ్రంథం. పాత నిబంధన అంతటిలో ఇది చాలా పెద్ద గ్రంథమైయున్నది. దీంట్లో మొత్తం 66 అధ్యాయాలున్నవి. దీంట్లో సంక్షిప్త పరచబడిన విషయాల మొత్తాన్ని బట్టి చూస్తే యెషయా పెద్ద ప్రవక్తగా పరిగణింపబడుచున్నాడు. క్రీ.పూ. 8వ శతాబ్ద కాలంలో ప్రవచించిన ప్రవక్తల్లో యెషయా ఒకడు.[1] ఆమోసు, హోషేయలు ఇశ్రాయేలు ఉత్తర రాజ్యంల్లో ప్రవచించారు, అదే సమయంలో యెషయా, మీకా యూదాలోని దక్షిణ ప్రాంతంలో ప్రవచించారు.

### యెషయా యొక్క లోకం

క్రీ.పూ. ఎనిమిదవ శతాబ్దం చివరి భాగంలో ఈ గ్రంథాన్ని యెషయా వ్రాసినాడు. ఆ సమయంలో అతడు ఎంతో ఘనమైన దైవ పరిచర్యను యూదా ప్రాంతంలో చేస్తున్నాడు.

ఆ సమయంలో పాలస్తీనాలో రాజకీయ పరిస్థితులు అడుగంటిపోయివున్నాయి, నీతి నియమాలు అంతరించిపోయివున్నాయి. ఇశ్రాయేలు రాజ్యము ఉత్తర రాజ్యం పతనమైన స్థితిలో ఉన్నాయి. దేశమంత అష్షూరు వారి ప్రభుత్వం క్రిందకు వచ్చియున్నది. ఈలాంటి పరిస్థితుల్లో దక్షిణ రాజ్యమైన యూదా రాజ్యం తన చుట్టూవున్న సామంత రాజ్యాల వ్యతిరేకతవల్ల తటస్థంగా ఉండడానికి ఎంతో ఇబ్బందిపడుతుంది. ఈ శతాబ్దంలో ఇశ్రాయేలు రాజ్యాన్ని ఎనిమిదిమంది రాజులు పరిపాలించారు, యూదా రాజ్యాన్ని ఏడుగురు రాజులు పరిపాలించారు. ఈ కాలంలో అష్షూరులో కూడ ఎనిమిది మంది రాజులు పరిపాలన చేశారు.

ఉజ్జియా మరణించిన సంవత్సరంలో యెషయా ప్రవచించడం మొదలు బెట్టినాడు (6:1), తరువాత యోతాము, ఆహాజు, హిజ్కియాల పరిపాలన వరకు కొనసాగించాడు (1:1). ఇశ్రాయేలు రాజులందరిలో పెకహు అనే రాజు పేరు మాత్రమే యెషయా గ్రంథంలో ప్రస్తావించడం మనం చూస్తాం (7:1). అష్షూరు యొక్క ఇద్దరు రాజులు అనగా సర్గోను II (20:1) మరియు సన్హెరీబు (36:1; 37:17, 21, 37), పేర్లను మాత్రమే యెషయా పేర్కొన్నాడు. ఎనిమిదవ శతాబ్దంలో నాటకీయంగా జరిగిన అనేక మార్పుచేర్పుల్లో, ఐగుప్తీయులు కూడ కీలక పాత్రను వ్యవహరించారు.

ఇలాంటి రాజకీయ క్లిష్ట పరిస్థితుల్లో, సిరియా, పాలస్తీనా రాజ్యాల మధ్య ఐక్యత సంధిచేసుకున్నాయి. అలా చేయడం ద్వారా కప్పం చెల్లించవలసిందిగా అష్షూరువారు చేస్తున్న ఒత్తిడినుండి తప్పించుకోవాలని వారి అభిప్రాయం. ప్రతి సంవత్సరం వారు అష్షూరు వారికి కప్పం చెల్లించాలా లేదా యుద్ధానికి కాలుదువ్వాలా అన్న విషయం వారు నిర్ణయించుకొనవలసియున్నది. అష్షూరువారి బారినుండి తప్పించుకోడానికి సైనిక బలగాన్ని పెంచుకోవాలని శతవిధాల ప్రయత్నించారు. క్రీ.పూ. 750–700 అనగా చివరి అర్థ శతాబ్దంలో భయంకరమైన విషమ పరిస్థితులు చోటుచేసుకున్నాయి.

## నవ-అష్షూరీయుల యుగము (క్రీ.పూ. 745-612)

తిగ్లత్పిలేసెరు III (బైబిల్లో "పుల్" అని చెప్పబడినాడు) ఇతడు అష్షూరీయ సింహాసనాన్ని అక్రమంగా అధిరోహించి క్రీ.పూ. 745-727 వరకు పరిపాలించాడు. తూర్పు, పడమర. దక్షిణ ప్రాంతాలైన అతని సరిహద్దులను కాపాడుకోవటానికి నిపుణులైన సైనికులను, కావలసిన ఆయుధసామాగ్రిని యుద్ధ కౌశల్యాన్ని అనగా తన శత్రువు కంటే అధికమించిన శక్తి సామర్థ్యాలను సమకూర్చుకునివున్నాడు. తన రాజ్యంచుట్టు ఉన్నా రాష్ట్రాల యొక్క నమ్మకాన్ని చూరగొని వారివద్దనుండి సంవత్సరాంతమందు కప్పములు పొందుతు ఎంతో తృప్తిగా ఉన్నాడు. ఎవరైన తిరుగుబాటుచేస్తే వారిని కఠినంగా శిక్షించాడు. వారి పట్టణాలన్ని కూడ పట్టుపడినప్పుడు, ప్రజలు అతనికి లొంగిపోయినప్పుడు ఆ పట్టణ ప్రజలలో కొందరిని చంపేవాడు లేదా ఆ రాజ్యంలో ఉన్న ఇతర ప్రాంతాలకు పంపేవాడు. ఆయా రాజ్యాలను మతానుసారంగా కలిపేటప్పుడు, చేయునప్పుడు అష్షూరీయులు ఒక క్రమమైన విధానాలను అనుసరించేవారు. అలాంటప్పుడు తిరుగుబాటును నియత్రం చేయటం సుళువు అవుతుంది.

తిగ్లత్పిలేసెరు యొక్క విధానాన్ని అతని తర్వాత వారు కూడ అనుసరించారు. ఈ గొప్ప సామ్రాజ్యాన్ని అష్షూరీయులు ఏలాంటి ఎదురు లేకుండ దాదాపు క్రీ.పూ. ఏడవ శతాబ్దం అంతమువరకు పరిపాలించారు. ఈలోగా బబులోను క్రీ.పూ. 612లో నీనెవె పట్టణమును నిర్మూలించటం జరిగింది. శక్తి సామర్థ్యాలను సంతరించుకున్నది. అంతటితో అష్షూరీయుల ప్రభావం ప్రపంచంలో అంతరించిపోయింది.

## యూదా రాజులు (క్రీ.పూ. 767-686)

ఈ కాలంలో యూదాను నలుగురు రాజులు పరిపాలించారు. యెషయా వీరి గురించే ప్రస్తావించాడు: ఉజ్జియా, యోతాము, ఆహాజు, మరియు హిజ్కియా (1:1). రాజుల గ్రంథాలు, దినవృత్తాంతాలు మనకు కావలసిన సమాచారాన్ని అందించటానికి ఆధారాలుగా ఉన్నాయి.

### ఉజ్జియా

ఉజ్జియా (ఇతడు అజర్యా అని కూడ పిలువబడ్డాడు; 2 దినవృత్తాంతములు 26:3). ఇతడు పదహారు సంవత్సరాల వయస్సులో రాజు అయినాడు మరియు ఏబది రెండు సంవత్సరాలు పరిపాలించాడు (2 రాజులు 15:1, 2). "ఇతడు తన తండ్రియైన అమజ్యా చర్య యంతటి ప్రకారము యెహోవా దృష్టికి నీతిగలవాడై ప్రవర్తించెను" (2 రాజులు 15:3). 2వ దినవృత్తాంతముల రచయిత యిలా అన్నాడు, "దేవుని ప్రత్యక్షత విషయమందు తెలివి కలిగిన జెకర్యా దినములలో అతడు దేవుని ఆశ్రయించెను, అతడు యోహోవాను ఆశ్రయించినంతకాలము దేవుడు అతని వర్ధిల్ల జేసెను" (2 దినవృత్తాంతములు 26:5). ఇతనికి లభించిన అనేక యజమానులను బట్టి ఇరుగుపొరుగు శత్రువులను అతడు జయించడాన్ని బట్టి అతను ఎంతో గర్వించాడు. దేవాలయంలో ప్రవేశించి ధూపం వేశాడు, ధూపం వేయుట యాజకులకే చెందియున్నది. ఈ పాప కారణాన అతడు శేష జీవితమంతా కుష్ఠవ్యాధితో మొత్తబడినాడు (2 దినవృత్తాంతములు 26:16-21).

### యోతాము

ఇతడు ఉజ్జియా కుమారుడు. ఉజ్జియా కుష్ఠవ్యాదితో ఉన్న సమయంలో ఇతడు

పరిపాలించాడు. కొన్నాళ్ళకు అతని తండ్రి చనిపోయిన తర్వాత ఇతడు అసలైన రాజుగా పరిపాలించాడు. అతని గురించి యిలా చెప్పబడింది, “ఇతడు యెహోవా దృష్టికి నీతిగా ప్రవర్తించి తన తండ్రియైన ఉజ్జియా చర్యను పూర్తిగా అనుసరించెను” (2 రాజులు 15:34). ఏమైనప్పటికి ఉన్నత స్థలాలను అతడు తొలగించలేదు. అక్కడ ప్రజలు విగ్రహాలకు ధూపం వేసేవారు (35 వచనం). యిలా చేయడంవల్ల యెషయా ప్రవచించిన రీతిగా యూదా ప్రజలకు గొప్ప విపత్తు సంభవించింది.

**ఆహాజు**

ఆహాజు తన తండ్రియైన యోతాము మరణించిన తరువాత యూదాకు రాజయినాడు. యెరూషలేములో పదహారు (16) సంవత్సరాలు పరిపాలించాడు. అతని తండ్రి, తాతలను అనుసరించిన దైవిక విధానాలను అనుసరింపకుండ ఉండాలని నిశ్చయించుకున్నాడు (2 రాజులు 16:2). ఇతడు అన్యదేవతలైన బయలు, మెలెకులను ఆరాధించటంలో దిట్ట అయినాడు. అన్యజనులైన సిరియ వారి విధానంలో బలిపీఠాన్ని ఒకటి చేసి దేవాలయంలో నిలిపినాడు. మోషే ధర్మశాస్త్రానికి ఎంతో విరుద్ధమైనది (2 రాజులు 16:10-16). “కాని ఈ సారి యూదాలో ఆహాజు జెజ్జబెలు తమ Canaanite syncretism తోపాటు తిరిగి ప్రాణంపోసుకున్నట్టయింది.”[2]

సిరియ-ఎఫ్రాయిమెటిక్ సమస్యలో యెషయా యొక్క సవాలును ఆహాజు అంగీకరించలేదు (ఆరాము వారి పై సిరియ వారి బలాన్ని యూదావారు ఎదుర్కొనుట. మరియు ఇశ్రాయేలు బలాన్ని ఎదుర్కొనుట; 7:1-17). ఆహాజు యెషయా చెప్పిన రీతిగా ఈ సందర్భంలో దేవునియందు నమ్మికవుంచడానికి విఫలుడయినాడు. అతడు అష్షూరీయుల సమాజానికి పరుగెత్తి వెళ్ళాడు. తత్ఫలితంగా యూదా అష్షూరీయుల ప్రభావానికి గురి కావలసివచ్చింది. ఇతడు తన శేష జీవితమంత అష్షూరీయుల చేతుల్లో బానిసగా పనిచేయవలసి వచ్చింది. ఈ కాలంలో షాలేమానిషర్ V మరియు అతని కుమారుడు సార్గాన్ II క్రీ.పూ. 722లో ఇశ్రాయేలు యొక్క ఉత్తర రాజ్యాలను నాశనం చేశారు.

**హిజ్కియా**

హిజ్కియా తన తండ్రియైన ఆహాజు యొక్క 42 సంవత్సరాల పరిపాలనలో అతని క్రింద పదమూడు సంవత్సరాలు సహపరిపాలకునిగా పరిపాలించాడు (క్రీ.పూ. 729-686; 2 రాజులు 18-20; 2 దినవృత్తాంతములు 29-32 చూడు). అతడు ఆహాజు మరణించినప్పుడు ఇరవది అయిదు సంవత్సరాల వయస్సుగలవాడు (2 రాజులు 18:2). అతడు అధికారిక పరిపాలకునిగా క్రీ.పూ. 715లో వచ్చాడు. హిజ్కియా “సంస్కరణ రాజుగా” పిలువబడినాడు. ఎందుచేతనంటే, అతని తండ్రి పరిపాలనలో చేసిన దైవ వ్యతిరేక విధానాన్ని త్రిప్పివేయాలని నిర్ణయించుకున్నాడు. రెండవ దినవృత్తాంతములు 29వ అధ్యాయములో అతని యొక్క దిద్దుబాటు విధానాల జాబితా చూడగలం. అతడు దేవాలయ ద్వారాలను తెరిపించాడు, మరమత్తు చేయించాడు (3 వచనం), లేవీయులును, యాజకులును దేవుని ఆలయములో పరిచర్య చేయటానికి పునః ప్రతిష్ఠ చేశాడు (4, 5 వచనాలు). అతడు పట్టణంలోని రాజకుమారులను సమకూర్చి బలులు అర్పించుటకు వారిని ప్రోత్సహించాడు

(20-24 వచనాలు), ఈ విధంగా **ప్రభువు** యొక్క ఆరాధనలను పునరుద్ధరించారు (28 వచనం).

సార్గాన్ II మరియు సన్హెరీబు తిరుగుబాటు చేసిన తరువాత హిజ్కియా పగతీర్చుకోవడానికి అన్ని ఏర్పాట్లు చేశాడు. సరిహద్దులను ప్రతిష్ఠం చేసుకున్నాడు. ఆయుధ సంపత్తిని సమకూర్చుకున్నాడు (2 దినవృత్తాంతములు 32:5). యెరూషలేమునకు నీటి సరఫరా చేయుటకు నీటి సొరంగాలను ఏర్పాటు చేశాడు (2 దినవృత్తాంతములు 32:30). సన్హెరీబు అనేక యూదా పట్టణములను ధ్వంసం చేసినప్పటికి,[3] యెరూషలేమును నాశనం చేయకుండ యెహోవా హస్తం కాపాడింది (2 దినవృత్తాతములు 32:20-22).

అతని కడవరి సంవత్సరమున, మెరోడాకే-బలాదాన్ బబులోనునుండి దూతలను పంపి హిజ్కియాను ఆహ్వానించాడు. వారు బబులోను రాజు పక్షంగా వస్తున్నట్లు హిజ్కియా రోగం నుండి బాగు పడినందున అతనిని అభినందించుటకు వచ్చినట్లుగా నాటకీయముగా వచ్చారు. ఈ సందర్భంలో అవివేకముగా హిజ్కియా తన ధనరాశులను ఆయుధ సంపత్తిని ఆ దూతలకు బాహాటంగా కనబర్చినాడు. రాబోవు సంవత్సరములలో ఇవన్నియు బబులోనుకు కొనిపోబడుతాయని యెషయా ప్రవచించాడు (యెషయా 39:1-8).

యూదా చరిత్రలో ఈ భయానక సంవత్సరాలలో యెషయా తన పరిచర్యను ఎంతో నమ్మకంగా కొనసాగించాడు. యెహోవా వాక్కుతో రాజులను వారి ప్రజలను సహితం ఎదుర్కొన్నాడు. వారు యెహోవాపట్ల చూపిన అపనమ్మకంవలన వేరే రాజ్యాలతో సంధి చేసుకుంటానని బెదిరించాడు.

## యెషయా అనే వ్యక్తి

ప్రవక్త అయిన యెషయా పేరుకు అర్థం "యెహోవా రక్షించును," ఇతడు సంప్రదాయం ప్రకారం రాజైన అమజ్యా సోదరుడైన ఆమోజు యొక్క కుమారుడు (2 రాజులు 14:1, 2 చూడు). యెషయా అనే పేరు 54 సార్లు ప్రస్తావించడం జరిగింది. అతడు ఒక ప్రవక్తురాలిని వివాహం చేసుకున్నాడు (యెషయా 8:3). అతనికి షెయార్యాషూబు (యెషయా 7:3), మరియు మహేర్ షాలాల్ హాష్ బజ్ (యెషయా 8:3) అను యిద్దరు కుమారులు. వాక్య ప్రకారము రుజువైన విషయం ఏమిటంటే యెషయా యెరూషలేములో తన గృహములోనే నివసిస్తు యూదా రాజుతో ఎంతో సన్నిహిత సంబంధం కల్గివున్నాడని అర్థం అవుతుంది.

రాజైన ఉజ్జియా మరణించిన సంవత్సరములో యెషయా యెహోవా యొక్క ప్రవక్తగా పిలువబడినాడు (క్రీ.పూ. 739; చూడు 6:1-8). అప్పటినుండి అతడు ఏడవ శతాబ్దంవరకు ప్రవచించుచున్నాడు. అతని రచనలు క్రొత్త నిబంధన రచయితలపై ఎంతో ప్రభావాన్ని చూపించాయి. ఎందుచేతనంటే, వారు ఇతని పేరును ఇరవైరెండుసార్లు ప్రస్తావించారు. రాబోవు మెస్సీయా గురించి ఇతని గ్రంథంలో ప్రస్తావించబడింది గనుక ఇతడు "మెస్సీయా ప్రవక్త" అని పిలువబడ్డాడు.

## రచయిత

పద్దెనిమిదవ శాతాబ్దంలో హేతువాదం అభ్యుదయం అయ్యేవరకు అరవైఆరు అధ్యాయాలుగల ఈ గ్రంథం ఒకే వ్యక్తి వ్రాశాడని గుర్తించబడింది. పద్దెనిమిదవ శతాబ్దం చివరి

భాగంలో John Doederlein అను అతడు యెషయా గ్రంథం ఇద్దరు వ్యక్తులచే వ్రాయబడిందని వ్యక్తపరిచాడు: ప్రవక్త యెషయా వ్రాసిన (1-39 అధ్యాయాలు), మరియు "డియోటిరో యెషయా" అంటూ మరొక రచయిత వ్రాశాడని చెప్పాడు (40-66 అధ్యాయాలు). బెర్నేడ్ డుహమ్ (1847-1928), మూడవ రచయిత కూడ ప్రస్తావించబడ్డాడు, అనగా ("ట్రిటో యెషయా"). ఇతడు యెషయా గ్రంథములోని చివరి అధ్యాయాలు వ్రాశాడన్న వివాదం కలదు. ఇది క్రీ.పూ. 450 సంవత్సరాలో వ్రాసినాడు అని భావిస్తారు.

బైబిలు అధికారాన్ని, ప్రోత్సాహాన్ని అనుభవిస్తున్న విశ్వాసులు ఈ వేదాంతపరమైన స్వాతంత్ర్యానికి కావలసిన సరైన జవాబును ఈ పక్షంగా అందిస్తున్నారు. Oswald T. Allis,[4] Edward J. Young,[5] Roland K. Harrison,[6] Gleason Archer[7] మరియు యితర పండితులు యెషయాలో ఇంతమంది రచయితలు లేరన్న సంగతి త్రోసిపుచ్చుతున్నారు.

యెషయా గ్రంథంలోని ఐక్యతను బలపర్చడానికి కొన్ని అంశాలు:

(1) యెషయా ప్రవక్త రచించలేదని లేఖన భాగాలను కొందరు అంటున్నారో ఆ భాగాలను క్రొత్త నిబంధన ప్రస్తావించింది (మత్తయి 3:3; 12:18, 21; లూకా 4:17; యోహాను 1:23; అపొస్తలుల కార్యములు 8:28; రోమీయులకు 10:16, 20).

(2) సెప్టువజెంట్ యూదా పండితుల ద్వారా క్రీస్తు పూర్వం 3వ శతాబ్దంలో అనువాదం చేయబడింది. ఇక్కడ ఒకరికంటే ఎక్కువ రచయితలు ఉన్నట్లు వారు గమనించలేము.

(3) మృత సముద్ర గ్రంథపు చుట్టలు యెషయా పాఠాన్ని 39వ అధ్యాయం దగ్గర విభజించలేదు.

(4) మంచి పేరు గాంచిన క్రైస్తవ లోకం, యూదా సంప్రదాయం కేవలం ఈ గ్రంథం యెషయా మాత్రమే వ్రాశాడని దాన్ని అతనికి ఆపాదిస్తారు. 19వ శతాబ్దములో పండితుల మధ్య చెలరేగిన అనుమానాలు అపోహలవల్ల ఈ విభజన అనగా ఆయా రచయితలు వ్రాశారనే విభజన చేయడం, ఆపాదించడం జరిగింది.

(5) అనేకమంది పండితులు ఈ గ్రంథంలో మొదటినుండి చివరి వరకు సమానమైన అంశంగానే ఐక్యత కొనసాగుతుందని గమనించారు.[8]

## ప్రవక్త అయిన యెషయా యొక్క సందేశం

యెషయా గ్రంథం 6వ అధ్యాయంలో **ప్రభువు** యొక్క పిలుపు పొందినప్పటినుండి అతని మరణాంతరం వరకు నమ్మకమైన వర్తమానికుడుగా ఉన్నాడు. ఒక దేశం తన చుట్టువున్న అన్యదేశాల ప్రభావంలో కొట్టుమిట్టాడుతున్నప్పుడు. అలాంటి దేశానికి విశ్వాసాన్ని ప్రోదిచేయడంలో యెషయా భారంతో పనిచేశాడు. యెషయా తన రచనల్లో (లేఖన భాగాల్లో) ప్రతి చోట కూడ దేవుని యొక్క ఔనత్యాన్ని, ఘనతను వెల్లడి చేశాడు. మాట్లాడిన ప్రతి మాట కూడ కేవలం దేవుని హక్కుద్వారానే తాను మాట్లాడినాడని మనస్ఫూర్తిగా అంగీకరించాడు. అనేక చోట్ల ప్రభువు యిలాగు సెలవిస్తున్నాడు అంటు 70 సార్లకంటే ఎక్కువ ఇతని ప్రవచనాల్లో చూస్తాము.

ఇశ్రాయేలులో ఉన్న విగ్రహారాధన తిరుగుబాటు భావాన్ని గురించి యెషయా హెచ్చరించాడు. దుష్టత్వంచేసే ప్రతి వారిపై దేవుని తీర్పు దిగివస్తుందని గట్టిగా ప్రకటించాడు. మెస్సీయ వస్తున్నాడంటూ ఆయన ఇశ్రాయేలుకు మాత్రమే కాక అన్ని రాజ్యాలకు విడుదల,

రక్షణ దయచేస్తాడంటు ప్రవచనాత్మకంగా వెల్లడి చేస్తూ ఆదరించాడు.

## బైబిల్ ప్రవచనం యొక్క లక్షణాలు

**పదజాలం**

*Nabi'* (*నబి*) అనే పదం హెబ్రీ పదం. అది పాత నిబంధనలో ప్రవక్తలను గురించి అనగా *nabi'*(నబి)ల గురించి తెలియజేయటానికి తరచుగా వాడబడింది. ఇది *Gesenius' Hebrew and Chaldee Lexicon*కు సంబంధించింది.[9] అందుచేత దీని పూర్తి అర్థం "ఉబుకుచున్న నీటి బుగ్గ"[10] అనే భావంతో వాడబడింది. ఫలితార్థంగా, "పొంగిపొరలు బహిర్గంతము చేయు" అనే అర్థం. దీని అంతటి అర్థం సంక్షిప్తంగ చెప్పాలంటే, "ప్రేరేపించబడ్డ వ్యక్తి పదాలను కుమ్మరించుట" అని అర్థం.[11] కొందరు దీని భావాన్ని "ఒక నిమ్మళమైన" స్వరాన్ని లేదా శబ్దాన్ని చేయుట అనే అర్థంతో వాడుతారు. ఇవి పార్యాయపదాలుగా లేదా సేమెటిక్ పదాలుగా గ్రహించుటకు వీలుపడుతుంది. ఇంకా ఈ పదాన్ని నొక్కి చెప్పాలంటే, "ఎలుగెత్తి చెప్పటం" మరియు భవిష్యత్తు గురించి చెప్పటం లేదా "ప్రకటించటం" అని చెప్పవచ్చు. అలా జరుగబోయేదాన్ని గురించి చెప్పటం అంత ముఖ్యమైనది కాదు. ఎందుచేతనంటే, అది గొప్ప పాత్రను వహిస్తుంది కాబట్టి ఒక ప్రవక్త యొక్క ముఖ్యమైన భాధ్యత దేవుని వాక్కును ప్రకటించడం. అది దైవప్రేరేపణవల్ల తన సహచరులకు తెలియజేయటం - ఆయా పరిస్థితుల్లో ఆయా కాలాల్లో దేవుని పక్షంగా నమ్మకముతో నిలబడి దైవ సందేశాన్ని అందించడమే అతనియొక్క భాధ్యత.

*"Nabi'"* (ప్రవక్త) అను నామవాచకం మరియు *"నబియిం" nebi'im* (ప్రవక్తలు) అనే పదాలు పాత నిబంధన గ్రంథంలోని 27 పుస్తకాల్లో 325 సార్లు ప్రస్తావించబడినవి. ఇదే పదము క్రియా రూపంగా 9 పుస్తకాల్లో 119 సార్లు చెప్పబడినవి. 24 మంది వ్యక్తులు ప్రవక్తలన్న పేరును పొందియున్నారు. ఆ పరిచయమైన వ్యక్తులు ఎవరనగా, అబ్రాహాము (ఆదికాండము 20:7), అహరోను (నిర్గమకాండము 7:1), సమూయేలు (1 సమూయేలు 3:20), సౌలు (1 సమూయేలు 10:11, 12), మోషే (ద్వితీయోపదేశకాండము 34:10), ఏలీయా (1 రాజులు 18:22), మరియు ఎలీషా (1 రాజులు 19:16). వీరంతా రచయితలైన ప్రవక్తలతో జతపర్చబడివున్నారు.

"ప్రవక్త" అనే హెబ్రీ పదం ద్వితీయోపదేశకాండం 18:9-22లో ముఖ్యంగా వాడబడింది. తర్వాత కనానీయుల తొమ్మిది విధాలైన మూఢ నమ్మకాలను జాబితాగా వ్రాసి ఖండించడం గురించి తర్వాత భాగంలో పేర్కొనబడింది. అన్యజనుల వర్తమానాన్ని పొందే విధానానికి వ్యతిరేఖంగా దేవుడు తన బయల్పాటును తన ప్రవక్తలైనవారి ద్వారా వ్యక్తం చేశాడు.

*Chozeh; Ro'eh* ఈ రెండు మాటలు పాత నిబంధనలో "ప్రవక్త"లకు "ప్రవచనం" అనే దాని పక్షంగా వాడబడింది. మొదటిగా *chozeh* ఇది యెషయా 30:10 వచనంలో "ప్రవక్తలు" అన్న భావంతో వాడబడింది. తర్వాత దీని మూలంలోని స్త్రీలింగ రూపాన్ని "దర్శనం" అని వాడారు. బహుశ పురాతణ విధానం అయిన రీతిగా "ప్రవక్త" అనే మాట *ro'eh* అని వాడబడింది. కాబట్టి ప్రవక్త అనే మాట బహుశ ఎంతో పురాతనమైన విధంగా ఉందని గ్రహించగలను. తర్వాత ఈ పదం 1 సమూయేలు 9:9లో కనిపిస్తుంది, దీన్ని "seer" అని

అనువాదం చేయబడింది. ఇది ఎంతో పరిచయమైన మాటైన "చూచుట" అనే పదం నుండి గ్రహించబడినది.

Edward J. Young అను అతడు దీని గురించి ఎంతో లోతైన భావాన్ని అందిస్తున్నాడు:

> *Nabhi* అనే పదం ఒక ప్రవక్త యొక్క చురుకైన పనిని వ్యక్తం చేస్తుంది, అనగా దేవునినుండి వచ్చేసందేశాన్ని అందించుటయే. *ro'eh* అనే పదం ప్రవక్త యొక్క అనుభవాన్ని, అతడు ఆ సందేశాన్ని ఎలా చూస్తున్నాడు అనే విషయాన్ని బహిర్గతం చేస్తుంది. ఒక పదం ప్రజలతో ప్రవక్తకున్న బాంధవ్యాన్ని వ్యక్తంచేస్తుంది; మరో పదం దేవునితో ప్రవక్తకువున్న బాంధవ్యాన్ని వ్యక్తం చేస్తుంది.[12]

Walter C. Kaiser, Jr., యిలా అంటున్నాడు, *"nabi'"* అనే పదానికి తన సందేశాన్ని అందించుటకు దేవుడు పంపిన వ్యక్తి అని అర్థం. *Ro'eh* అనే పదం ఒక వ్యక్తి వర్తమాన, భూత, భవిష్యత్కాల ఆంతర్యం గురించి చెప్పగల దృష్టిగలవాడని అర్థం. ఒక [*chozeh*] అనునది దర్శనం ద్వారా సందేశాన్ని వ్యక్తం చేయుట."[13] ఈ మూడు పదాలు 1 దినవృత్తాంతాలు 29:30లో వాడబడినవి: "దీర్ఘదర్శి సమూయేలు మాటలనుబట్టియు [*ro'eh*], ప్రవక్తయగు నాతాను మాటలను బట్టియు [*nabi'*], దీర్ఘదర్శి 'గాదు' మాటలనుబట్టియు వ్రాయబడి యున్నది [*chozeh*]."

దీన్ని సంక్షిప్తంగా చెప్పాలంటే, ప్రవక్త అయిన వాడు దేవుని పక్షంగా మాట్లాడే వ్యక్తి. అతని సందేశం వర్తమాన భూత భవిషత్తు కాలాల అనుగుణంగా ఉంటుంది. దేవుని ఆత్మ అతనిని ఆవరించి అందించిన బయల్పాటు అని, అతడు తూచ తప్పకుండ ప్రతి మాట వెల్లడి చేయబద్దుడైవున్నాడని గ్రహించగలం ఈ విషయాన్ని పేతురు ఎంతో భావగర్భితంగా చెప్పాడు,

> మరియు ఇంతకంటె స్థిరమైన ప్రవచనవాక్యము మనకున్నది. తెల్లవారి వేకువచుక్క మీ హృదయములలో ఉదయించువరకు ఆ వాక్యము చీకటిగల చోటున వెలుగిచ్చు దీపమైనట్టున్నది; దానియందు మీరు లక్ష్యముంచినయెడల మీకు మేలు. ఒకడు తన ఊహనుబట్టి చెప్పుటవలన లేఖనములో ఏ ప్రవచనమును పుట్టదని మొదట గ్రహించుకొనవలెను. ఏలయనగా ప్రవచనము ఎప్పుడు మనుష్యుని ఇచ్ఛనుబట్టి కలుగలేదు గాని మనుష్యులు పరిశుద్ధాత్మవలన ప్రేరేపింపబడినవారై దేవుని మూలముగ పలికిరి (2 పేతురు 1:19-21).

## ప్రవక్త యొక్క పనులు

Jack P. Lewis అనునతడు ప్రవక్తకుగల అయిదు విధులను యిలా వివరిస్తున్నాడు: (1) వారు కష్ట సమయాల్లో మతపరమైన విషయాల్లో యెహోవాకు యోధులుగా నిలిచేవారు. (2) వారు సాంఘీక, రాజకీయ చట్టాలను చేసేవారు కాదు కాని కేవలం దైవ ప్రేరణతో ఆయా పరిస్థితుల్లో ప్రవక్తలుగా నిలిచేవారు. (3) ప్రజలతో మాట్లాడడానికి దేవుడు వాడుకునే ప్రతినిధులు. (4) వారు జ్ఞానవంతులు కాదుగాని దైవ *ప్రేరేపిత* వ్యక్తులు. (5) వారు ఇశ్రాయేలు దేశంలో మనసాక్షితో వ్యవహరించేవారు.[14]

ఇంక ప్రవక్తల గురించి చెప్పాలంటే, వారు సూచనలు ఇచ్చేవారు, (1) కావలి వారు

(యెహెజ్కేలు 3:17), (2) దైవజనులు (1 సమూయేలు 9:8), (3) యెహోవా దూతలు (హగ్గయి 1:13), మరియు (4) సేవకులు (యిర్మీయా 7:25).

## క్రొత్త నిబంధన మరియు ప్రవచనం

క్రొత్త నిబంధన యొక్క ప్రేరేపిత రచయితలు పాత నిబంధనలో ప్రవచించిన ప్రవచనాలు కొనసాగుచు అవి క్రీస్తు శకము మొదటి శతాబ్దంలో నెరవేర్చబడినవి అన్న విషయాలకు వారు పూర్తిగా అంగీకరించినవారుగా నిలిచివున్నారు. యేసు యిలా చెప్పాడు, "ధర్మశాస్త్రమునైనను ప్రవక్తల వచనములనైనను కొట్టి వేయవచ్చితినని తలంచవద్దు; నెరవేర్చుటకే గాని కొట్టివేయుటకు నేను రాలేదు" (మత్తయి 5:17). యెరూషలేమునకు చివరిగా వెళ్ళుతూ ఆయన ఇలా అన్నాడు, "ఇదిగో యెరూషలేమునకు వెళ్లుచున్నాము; మనుష్య కుమారుని గూర్చి ప్రవక్తలచేత వ్రాయబడిన మాటలన్నియు నెరవేర్చబడును" (లూకా 18:31). ఆయన పునరుత్థానం తర్వాత తన అపొస్తలులతో, "మోషే ధర్మశాస్త్రములోను ప్రవక్తల గ్రంథములలోను, కీర్తనలలోను నన్ను గూర్చి వ్రాయబడినవన్నియు నెరవేరవలెనని నేను మీయొద్ద ఉండినప్పుడు మీతో చెప్పిన మాటలు నెరవేరినవని వారితో చెప్పెను" (లూకా 24:44).

సంఘము మరియు అపొస్తలులు యేసు ద్వారా అనగా ఆయన మరణించుట, సమాధి చేయబడుట, తిరిగి లేచుటవలన ప్రవచింపబడిన విమోచన కార్యము పరిపూర్ణంగా నెరవేర్చబడిందని నిశ్చయత కల్గివున్నారు. సొలొమోను మందిర శిఖరం క్రింద పేతురు ప్రసంగించిన విధానం గమనించినట్లయితే అది యిలా ఉంది,

> అయితే దేవుడు తన క్రీస్తు శ్రమపడునని సమస్త ప్రవక్తలనోట ముందుగా ప్రచురపరచిన విషయములను ఈలాగు నెరవేర్చెను. **ప్రభువు** సముఖమునుండి విశ్రాంతి కాలములు వచ్చునట్లును మీకొరకు నియమించిన క్రీస్తుయేసును ఆయన పంపునట్లును మీ పాపములు తుడిచివేయబడు నిమిత్తమును మారుమనస్సునొంది తిరుగుడి. అన్నిటికి కుదురుబాటు కాలములు వచ్చునని దేవుడు ఆదినుండి తన పరిశుద్ధ ప్రవక్తలనోట పలికించెను. అంతవరకు యేసు పరలోక నివాసియై యుండుట అవశ్యకము. మోషే యిట్లనెను – **ప్రభువైన** దేవుడు నావంటి యొక ప్రవక్తను మీ సహోదరులలో నుండి మీకొరకు పుట్టించును; ఆయన మీతో ఏమి చెప్పినను అన్ని విషయములలో మీరాయన మాట వినవలెను. ఆ ప్రవక్త మాట విననివాడు ప్రజలలో ఉండకుండ సర్వనాశనమగుననెను. మరియు సమూయేలు మొదలుకొని యెందరు ప్రవక్తలు ప్రవచించిరో వారందరు ఈ దినమునుగూర్చి ప్రకటించిరి (అపొస్తలుల కార్యములు 3:18–24).

యెషయా క్రీస్తుపట్ల నెరవేర్చబడిన అనేక ప్రవచనాలను చెప్పివున్నాడు. దాంట్లో ఆయన జన్మను గురించి, పరిచర్య గురించి, మరణమును గురించి, పునరుత్థానమును గురించి ఉన్నది. మత్తయి సువార్తలో గమనించినట్టయితే, యెషయా యొక్క ప్రవచనాలు అనేకం మనం చూస్తాము.

---

సూచనలు

[1]ఆ కాలములోనే ఆమోసు, హోషేయ మరియు మీకా యితర ముగ్గురు ప్రవక్తలు. మరికొందరు యోవేలు, ఓబద్యా మరియు యోనా కూడ క్రీ.పూ. 8వ శతాబ్దపు ప్రవక్తలంటారు. బహుశ యోనా ఈ శతాబ్దములో ప్రవచించియుండవచ్చు (2 రాజులు

14:25 చూడు), అయితే యోవేలు మరియు ఓబద్యా ప్రవచనాల కాలాన్ని గూర్చి మనము ఖచ్చితంగా చెప్పలేము. [2]Walter C. Kaiser, Jr., *A History of Israel* (Nashville: Broadman & Holman Publishers, 1998), 372. [3]యెరూషలేము ముట్టడినగూర్చిన సన్హెరీబు వివరాల ప్రకారము 46 బలమైన హిజ్కియా పట్టణములను అతడు నాశనముచేసెను. (James B. Pritchard, ed., *Ancient Near Eastern Texts Relating to the Old Testament,* 3d ed. [Princeton: Princeton University Press, 1969], 288.) [4]Oswald T. Allis, *The Unity of Isaiah* (Philadelphia: Presbyterian and Reformed Publishing Co., 1950). [5]Edward J. Young, *An Introduction to the Old Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1953), 199-207. [6]Roland K. Harrison, *Introduction to the Old Testament* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1969), 764-800. [7]Gleason Archer, *A Survey of Old Testament Introduction* (Chicago: Moody Press, 1974), 326-43. [8]Allis and by Gerard Van Groningen, *Messianic Revelation in the Old Testament* (Grand Rapids, Mich.: Baker Book House, 1990), 513లో యెషయా గ్రంథము యొక్క ఐక్యతను గూర్చిన రుజువులు చర్చించబడింది. [9]Samuel Prideaux Tregelles, *Gesenius' Hebrew and Chaldee Lexicon* (Plymouth: N.p., 1857; reprint, Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1967), 525. [10]Francis Brown, S. R. Driver, and Charles A. Briggs, *A Hebrew and English Lexicon of the Old Testament* (London: Oxford, Clarendon Press, 1972), 611.

[11]Ibid. [12]Edward J. Young, *My Servants the Prophets* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1952), 65. [13]Walter C. Kaiser, Jr., *Back Toward the Future: Hints for Interpreting Biblical Prophecy* (Grand Rapids, Mich.: Baker Book House, 1989), 74. [14]Jack P. Lewis, quoted in Don Shackelford, Class Notes, *Critical Introduction to the Old Testament,* Harding University, 1992, 81.

---

# వాక్య భాగాన్ని బోధించుట

**ఎడ్డీ క్లోయర్**

---

## ❖❖❖ దేవుని కృపయొక్క చిత్రము ❖❖❖
## (1:1)

అది "బహు క్లిష్ట సమయము మరియు గొప్ప సమయం అయివున్నది" ఇక్కడ క్లిష్ఠ దినములు అనగా దేవుని ప్రజలు ఆయనను విడిచిపెట్టిన దినములు అని చెప్పవచ్చు మరియు మంచి దినములు అంటే దేవుని కృప వారిపట్ల విస్తరించి వారు చేస్తున్న భయంకర పాపాలకు బదులుగా సంతోషము, రక్షణ వారికి ప్రసాదించినందువల్ల.

*యెషయా గ్రంథము ప్రారంభంలోనే దేవుని కృపా* సహితం మాటలతో ఎంతో క్లుప్తంగా ప్రారంభించడం మనం చూస్తాము. మొదటి వచనంలో "యూదా మరియు యెరూషలేమును" ఉద్దేశించి ప్రారంభించడం మనం చూస్తాము. కాని ఈ విధానమైన సంబోధన ఇశ్రాయేలు దేశాన్నంతటిని ఉద్దేశించి చెప్పబడింది అని గ్రహించగలము. అందుచేత ఈ గ్రంథము దేవునికి దూరమైపోయిన దేశాన్ని మరల తిరిగి రమ్మని అర్థించుచున్నట్లు గ్రహించగలం.

దేవుని యొక్క అద్భుతమైన కృప, దయ, ప్రేమలను గూర్చి మనం ఏమి చూస్తున్నాము? ఈ విషయాలను ఈ వచనంలో లోతుగా గమనించు.

*ఆయన కృప మొదటిగా ఇవ్వబడిన ప్రత్యుత్తరం.* యెషయా గ్రంథం పశ్చాతాపానికి దేవుని కృపను అంగీకరించడానికి ఒకరిని కోరుతున్న విధంగా ఉన్న గ్రంథం అయివున్నది. ఎక్కడ పాపంవున్నదో అక్కడ దేవుని కృప నిలిచివున్నది గాని తీర్పు మాత్రం కాదు. పాపం ఆ దేశంలో

విస్తరించినప్పుడు దేవుడు ఈ వ్రాతలద్వారా వారి దుష్టత్వాన్ని స్పష్టపరచుటకు దిగివచ్చినాడు.

యేసు ప్రభువు రాకతో క్రొత్త నిబంధనలో సంపూర్తిగా ఈ ఆలోచన మరలా చెప్పబడింది. దేవుడు తన కృపతో ప్రజలవద్దకు దిగివస్తున్నాడు. ప్రజలైతే దేవున్ని ఎల్లప్పుడు వెదకడం లేదుగాని దేవుడే వారిని వెదకుతున్నాడు.

*ఆయన కృప ఎంతో ఖచ్చితమైనది.* యెషయా గ్రంథ చరిత్ర సమయంలో దేవుడు ఏమిచేశాడో తెలియజేస్తుంది. దేవుడు ఎంతో ఖచ్చితమైనవాడు. ఆయన ఒక నిర్దిష్టమైన సమయంలో ఎంతో ప్రత్యుత్తరాన్ని ఇస్తాడు.

ఆయన ప్రేమను కనపర్చడానికి లేక వ్యక్తంచేయడానికి ఒక వ్యక్తిని ఆయన ఎన్నుకొనుట ఆయనకు అలవాటు. ఎప్పుడైతే ఇశ్రాయేలు దేశం నిర్దేవత్వాన్ని కనుపర్చుస్తుందో ఆ సరైన సమయంలో దేవుడు జోక్యం చేసుకున్నాడు. ఇది కాలపరిధిలో సంభవించింది గనుక వాస్తవం.

దేవునితో మన యొక్క సంబంధం ఎలా స్థిరపడుతుంది అంటే? ఎప్పుడైతే మనం అనుదినం ఆయనకు లొంగి విధేయతతో ఆయనతో నడుస్తామో అప్పుడే సాధ్యం అవుతుంది. దేవున్ని తెలుసుకొనుట అనునది ఏదో మర్మమైనది కాదు కాని, అది కాలము, సమయంను బట్టి నిజంగా సంభవించే విషయం అని మనం గ్రహించాలి.

*ఆయన కృప చాలును.* ఒక కష్ట సమయాన్ని గురించి, ఒక క్లిష్ట పరిస్థితులనుండి జరిగే విషయాలను యెషయా గ్రంథం మనకు బోధింపదు. దేవుని కృప అనునది ఏదో తాత్కాలికంగా చికిత్స ఇచ్చునది కాదు, అది రోగస్థ కారణాలకు చికిత్స చేస్తుందేగాని జబ్బుకు చికిత్స చేయదు. దేవుడు ప్రజల గాయాలను కట్టి వారి రోగాన్ని బాగుచేస్తాడు. అది కూడ వారు విధేయులు అవ్వడానికి సిద్ధంగా ఉంటేనే.

దేవుడు తన తియ్యనైన సందేశాలతో మనలను సంతోషపర్చుచు, ఒక ఆకతాయి వ్యక్తి కల్లబొల్లి కథలు చెప్పేవాడు కాదు. ఆయన పరిపూర్ణంగా క్షమిస్తాడు, పరిపూర్ణంగా స్వస్థత అనుగ్రహిస్తాడు. ఆయన మీ అవసరాలను సంపూర్తిగా తీర్చుగలడు. ఎప్పుడైతే మీరు విశ్వాసంతో విధేయతతో ఆయనవైపు తిరుగుతారో ఇవన్ని మనకు అనుగ్రహించబడుతాయి.

*ముగింపు.* ఈ మూడు వివరణలు సువార్తల యొక్క సందేశాన్ని మనకు సంక్షిప్తంగా అందిస్తున్నాయి. కాలము సంపూర్ణమైనప్పుడు, యేసు దేవుని కృపా సువార్తను మనకు అందించాడు – దాని యిచ్చుట, దాని నిశ్చిత విషయాలు, దాని సంపూర్ణత.

దేవుని కృప నీకు నిశ్చయంగావున్నదా? లేనట్లయితే, ఆయన గురించిన సత్యాన్ని నీవు ఏదో కట్టు కథగా భావించివుంటావు. ఆయన కృప నీకు నిండుగా ఉన్నదా? లేనట్టయితే, ఆయన అందించే కృపలో ఏదో ఒక నలుసు మాత్రమే అనుభవించావని తెలుసుకో. ఆయన కృప నీ జీవితంలో నిశ్చయంగా నిలిచిపోయిందా! లేనట్టయితే, వెంటనే ఆయన కృపను అంగీకరించు దానిని నీవు ఈ రోజే స్వీకరించు, ఈ క్షణమందే స్వీకరించి దానిలో నిలిచివుండడానికి ప్రారంభించు.